★★★★★★★★★★★★★★★★★

# మధ్యతరగతి ఉద్యోగిని

ఎస్. సుశీలారఘునాథ్

★★★★★★★★★★★★★★★★★

ఈరోజులలో చాలా మంది స్త్రీలు పురుషులతో బాటు ఉద్యోగాలు చేస్తు ఉన్నారు. దీనివల్ల అనేక ఇటు ఇంట్లో పనితో పాటు అటు ఉద్యోగపు పనులతో ! సతమతమయిపోతుంది. ప్రభుత్వం ఫామిలీ ప్లానింగ్ అంటూ పెట్టి స్త్రీలకు కొంతకష్టం తగ్గించారు. మెటర్నిటీ సెలవులు ఇస్తున్నారు. ప్రభుత్వం చట్టంతో స్త్రీలకు కొన్ని సదుపాయాలు చేస్తూ ఉంది. కాని చాలా మంది ఇండ్లలో పురుషులు ఉద్యోగంచేసే స్త్రీలను వాళ్ళతో సమానంగా చూడలేక పోతున్నారు.

పురుషులతోపాటు సమానంగా ఉద్యోగం చేస్తూ ఉన్నప్పటికీ స్త్రీ ఉద్యోగం నుంచి ఇంటికి వచ్చిన తరువాత వంట పని, పిల్లల సంరక్షణ, ఇల్లు చక్కబెట్టుకోవడంలాంటి పనులు తప్పటం లేదు. ఎక్కడో మొదటి తరగతిఉద్యోగినులుంటే పనివాళ్ళను పెట్టుకోవడంజరుగుతుంది. ఇంటికి వచ్చేటప్పటికి కాఫీ, భోజనం రెడీగా ఉంటాయి. అయినప్పటికీ పిల్లల సంరక్షణ, ఇంటి బాధ్యతలు లాంటివి ఆమెకు తప్పవు.

ఇక మధ్యతరగతి ఉద్యోగిని అవస్థలు చెప్పనక్కరలేదు. సాయంత్రం ఉద్యోగం నుంచి రాగానే కాఫీ పెట్టడం భర్తకు, పిల్లలకు ఇవ్వడం తరువాత వంటపని చేసి అందరికి వడ్డించుకోవడం, సర్దుకోవడం ఇలాంటి పనులన్నీ అయ్యేటప్పటికి ఆమె నీరసపడి పోతుంది. ఆ భర్తగారు మాత్రం కాఫీ త్రాగిన తరువాత అలా షికారుకో, క్లబ్బుకో వెళ్ళతాడు వచ్చిన తరువాత భోజనం చేసి ఏ పేపరో, పుస్తకమో చదువుకుని నిద్రపోతాడు.

మర్నాడు ప్రొద్దుటే చీకటితో భార్య లేచి నీళ్ళు, కాఫీ కాచడం, పిల్లలస్నానాలు చేయించడం ఆ తరువాత వంట పని, వడ్డింపులు అయిన తరువాత హడావుడిగా తనింత తిని ఉద్యోగానికిపోతుంది. ఆఫీసులో చేయాల్సిన పనులు ఎలానూ తప్పవు. ఆ భర్తగారు మాత్రం తీరుబాటుగా ఏ ఏడు గంటలకో లేచి, కాఫీ త్రాగి, స్నానం. భోజనం చేసి ఆఫీసుకు వెళ్తాడు.

ఇంటా, బయటా పనులతో మధ్య

తరగతి ఉద్యోగినికి మరిన్ని పనులు ఎక్కువైనాయి. కాకపోతే జీతాలందుకోగానే తనకిష్టమైన బట్టలో, వస్తువులో కొనుక్కోవడమో, అవసరమైనపుడు పుట్టింటివారికి కాస్త డబ్బు సర్దడమో చేస్తూఉంటుంది. కాని పిల్లలు పెద్దవాళ్ళు అవుతూ ఉన్నకొద్దీ వాళ్ళకు మంచి బట్టలు కొనాలని, ఆడపిల్లలకు నగలు చేయించాలని తనఖర్చులు తగ్గించుకొని డబ్బు కూడబెడుతుంది.

కాని ఆ భర్తగారు మాత్రం సిగరెట్లు, కిళ్ళీలు, సినిమాలకని ఖర్చులు పెట్టడం కాస్త ఎక్కువే అవుతుంది. ఎందుకంటే "ఆవిడజీతం ఉందిగా ఇంటిఖర్చుకు సర్దుతుందిలే, ఆడవాళ్ళకు ఏం ఖర్చులుంటాయి అనుకుంటారు.

ఎక్కడో కొందరు పురుషులుంటారేమో ఉద్యోగంచేసే భార్యలను తమతో సమానంగా చూచేవాళ్ళు.

కొన్ని రకాల ఉద్యోగాలు చేసే స్త్రీలకు ప్రభుత్వం మెటర్నిటీ సెలవులు ఇస్తుంది. కాని ఆమెకు గర్భిణీ సమయంలో ఇంట్లోమాత్రం ఆ సెలవులు లేవు. కనేవరకు వంటపనులు, ఇంటి పనులు తప్పవు. పురుడు అయిస్నానం అయిని దగ్గరనుంచి మళ్ళీ అన్ని పనులు చేసుకోవలసిందేను. ఎక్కడో కొంత మందికి మాత్రమే వెనక పెద్దవాళ్ళు ఉంటారు. కొన్నిపనులు సాయం చేస్తారు.

వంట, ఇంటిపనులు, పిల్లలపనులు లాంటివి స్త్రీలే చేయాలనే అభిప్రాయాలు మన హిందువులలో జీర్ణించుకుపోయి ఉన్నాయి. ఏదో డబ్బు అవసరం గడుస్తుంది గనుక, స్త్రీని నాలుగు గోడల మధ్యనుంచి బయటికి వెళ్ళి ఉద్యోగం చేయనిస్తున్నారు. కాస్త అనుమానం అనేజబ్బు ఉన్నభర్త అయితే భార్య బజార్లో ఒకతోటి ఉద్యోగితో మాట్లాడిందనో, నవ్విందనో సాధింపులు లాంటివి ఆవిడకు ఉంటాయి.

క్రిష్టియన్స్‌లో ప్రతిస్త్రీ ఉద్యోగం చేస్తుంది. భార్యా, భర్తలిద్దరూ సమానంగా ఇంటిపనులు చేసుకుంటారు. ఆమె వంట చేసేలోగా భర్త పిల్లలకు స్నానాలు చేయించడం, బట్టలు వేయడం, మరి చిన్నపిల్లలైతే వాళ్ళ స్కూలు దుస్తులు సర్దటం, భోజనానికి అన్ని ఏర్పాట్లు చేయడం లాంటి పనులు చేస్తాడు. భార్య ఎప్పుడైనా ఉద్యోగం నుండి ఇంటికి రావడం ఆలశ్యమైతే భర్త వంటకూడ చేస్తాడు. అదివాళ్ళు తప్పుగా భావించరు. ఏ సినిమాను చో రాగానే భార్య భోజనాల ఏర్పాటు చేస్తూ ఉంటే భర్త పిల్లలబట్టలు మార్చడం పక్కలు వేయడం చేస్తాడు.

ఈ రోజుల్లో వచ్చే పత్రికల కార్టూనులలో మగవాళ్ళు పొయ్యిదగ్గర వంట చేస్తూఉంటే ఆడవాళ్ళు కుర్చీలో కూరుచొని పేపరు చదువుతున్నట్లు వేస్తారు. నిత్యజీవితంలో భార్య భర్తతోపాటు సమానంగా ఉద్యోగం చేస్తూ ఉన్నప్పటికి

భర్త పొయ్యిదగ్గర వంటచేయడం ఎక్కడా ఉన్నట్లులేదు.

ఈ మధ్య మా తమ్ముడి యింటికి వెళ్ళినపుడు చూచాను. ఉద్యోగంచేసే మా మరదలు ప్రొద్దుట లేచినది మొదలు రాత్రి పడుకోబోయే వరకు పడే అవస్థ. ఏదో నేనున్న నాలుగురోజులు అవిడ వద్దంటున్నా వంటచేసే దాన్ని, మర్నాకు ప్రయాణం పెట్టుకున్నాను.

చిన్నవాడు. చనువున్నవాడు గనుక మా తమ్ముణ్ణి అడిగాను. "నీభార్య ఉద్యోగంచేసి వచ్చి అన్ని పనులతో ఒక్కర్తే అవస్థపడుతూ ఉంది" అన్నాను.

ఏంచేయ్యమంటావక్కా! వంటకెవరినైనా పెట్టుకుందామంటే దొరకదు డబ్బు అడుగుతారు. నెలకు 10 రోజులు నాగా పెడతారు. ఇంట్లో సరకులు మాయమవుతాయి. పెట్టుకున్నవాళ్ళ అవస్థలు చూస్తూఉన్నాము గదా. అందుకని ఏదో అదే సర్దుకు పోతూఉంది! అన్నాడు.

"పోనీలే వంటవాళ్ళను పెట్టుకో వద్దు, నీవుకూడ కొన్నిపనులు సహాయం చేస్తే బాగుంటుంది గదా?" అన్నాడు.

అబ్బా! ఏం పనులు చేయనక్కా! నాకు ఆపొయ్యి దగ్గరకు వెళ్ళబుద్ధే కాదు.

"పోనీ పిల్లలపనులు చేయి. అవిడ చీకటిలో లేచి తుమ్ముకుంటూ పనులు చేసుకుంటూ ఉంటే రేపేదైనా జబ్బు చేస్తే ఎంతకష్టం" అన్నాను.

"వద్దంటే వినదు. ఎండ వచ్చాకలేస్తే పనులు తెమలవు అంటుంది" అన్నాడు.

అదీ నిజమే. కనుక ఇద్దరూ కొంత వెలుగు వచ్చాక లేచి కలిసి పనిచేసుకుంటే పనులు త్వరగా అవుతాయి. నీ భార్య కాఫీ, వంట పని చూస్తూవుంటే నీవు పిల్లల పనులు చేసి భోజనానికి ఏర్పాట్లు చేయి. ఆడపిల్లకు జుట్టు బాబ్డు చేయించు. దువ్వడం తేలిక. 12 సం॥ వచ్చాక జడలు వేయవచ్చును, అప్పుడు వాళ్ళ పనులు, జడలు వాళ్ళు చేసుకుంటారు. భోజనాలు అయాక టిఫిన్ బాక్సులు సర్దు. అందరూ ఒక్కసారే బయటకు వెళ్ళవచ్చును. ఇహ సాయంత్రం ఆఫీసులనుంచి ఇంటికి వచ్చిన తరువాత నీ భార్య కాఫీ, వంట పని చేస్తూఉంటే నీవు పిల్లలకు ముఖాలు కడిగించి పౌడరు రాసి బట్టలు మార్చవచ్చును, వంట అయినాక అందరూ కలిసి అలా షికారుగా వెళ్ళి వచ్చేటప్పుడు కాయగూరలు, సామాన్లు తెచ్చుకోవచ్చును. బజారు పని లేనిరోజున పిల్లలకు పాఠాలు చెప్పుతూ ఉండు. వంటయింటి దగ్గర పేపరు చదువుతూ విశేషాలు, వార్తలు నీ భార్యకు చెపుతూ వుండు.

వారానికి రెండుసార్లు నీవు నీస్నేహితుల దగ్గరకు వెళ్ళు. ఆమె వాళ్ళ స్నేహితుల దగ్గరకు వెడుతుంది. మగపిల్లవాడిని నీవు వెంట తీసుకువెళ్ళు. ఆడపిల్లను ఆమె తీసుకువెడుతుంది. ఇద్దరున్నా, ముగ్గురున్నా తల్లితోటే పంపుతే ఇహ ఆవిడ వాళ్ళనే చూసుకుంటుందా, స్నేహితులతో ఏం మాట్లాడు

కోవిస్తారు. మాబోటి ఉద్యోగాలు లేని ఆడవాళ్ళము పిల్లలందరినీ ఎక్కడికి వెళ్ళినా వెంట తీసుకు వెళ్ళి అవస్థ పడ తాము.

ఇలా చేస్తే ఉద్యోగం చేసే ప్రతి స్త్రీకి ఆమె భర్త సరి అయిన న్యాయం చేకూర్చిన వాడివవుతావు. ఆమె ఆరోగ్యం కూడా బాగుంటుంది.

మనస్పర్థలు లేకుండా ఉంటాయి. నీ భార్యకు నీయందు గౌరవం ఎక్కువ అవుతుంది అన్నాను నేను.

"అయితే నన్ను బొత్తిగా యింటి పనికి కట్టిపడేశావు. నా స్నేహితులకు తెలిస్తే ఎగతాళి చేస్తారు," అన్నాడు ఏడుపు ముఖం పెట్టి.

ఎందుకు ఎగతాళి చేస్తారు? నీ పిల్లలకు నీవు చేసుకుంటున్నావు. నీయిల్లు నీవు సర్దుకుంటావు. తక్కువతనం ఏమీ లేదు. రేపు నీ భార్యకు ఏజబ్బయినా చేస్తే వాళ్ళందరూ వచ్చి సహాయం చేస్తారా? ఏ హోటలునుంచో కారియర్ తెచ్చుకుని పిల్లలకు నీవు పెట్టుకోవాలి.

"కాస్త ఆలోచనగల స్నేహితులైతే నిన్ను చూసైనా వాళ్ళు కూడ వాళ్ళ ఇళ్ళలో భార్యలకు పనిసహాయం చేస్తారు. ఇదివరకంటే నీ అత్తగారు ఉండేది. ఏకష్టమైనా వస్తే వచ్చి సహాయం చేసేది. ఇప్పుడు ఆవిడలేదు గదా నీవే చూచుకోవాలి" అన్నాను.

"అలాగే చేస్తానక్కా, నీవు ఈ విషయాన్ని చెప్పి నాకు చాలా సహాయం చేశావు" అన్నాడు.

ఊరికే నన్ను పొగిడితేకాదు. ఈ సారి నేను వచ్చినప్పుడు చూస్తాను కదా। చెప్పినవన్నీ ఆచరణలో పెట్టాలి" అన్నాను.

వాడు నవ్వుకుంటూ కూరలసంచీ పట్టుకుని బజారు కెళ్ళాడు. ★

# నీడ

పరమ లయాని
కెళ్ళినా
ఊరు చివర స్మశానాని కెళ్ళినా
ధర్మ కార్యాలు—దాన ధర్మాలు
పాపపు పనులు—మోసపు
వేషాలు

ఎన్నిచేసినా—
ఎక్కడికెళ్ళినా—
నన్నంటిపెట్టకొనే
వెంబడిస్తోంది నా నీడ:
దానాలు చేసిన చేతులతోనే
దానవత్వాన్ని ప్రదర్శిస్తోన్నా
నని
అమాయకులను వంచిస్తోన్నా
నన్నంటే ఆ నీడకు తెలుసు।
అందుకే... అందుకే....
నే భయ పడతానా నీడంటే॥

— యన్నంరెడ్డి వెంకటరెడ్డి